మంత్రిని కలిసిన చైర్మన్ చంద్రారెడ్డి

నాగారం జనవరి12,ప్రభాతవార్త : నాగారం మున్సిపాలిటీలోని నాగారం, రాంపల్లిలో ఉన్న ఉన్నత పాఠశాలలో అధ్యాపకులు కొరత ఉందని పాఠశాల లో మౌలిక వసతులుతో పాటు రాంపల్లి లో గ్రంధాలయం కొరకు విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డిని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి కలిసి వినతి పత్రం అందజేశారు. మంత్రి కలిసిన వారిలో మాజీ రాంపల్లి సర్పంచ్ అరిగే రాములు, అన్నంరాజు శ్రీనివాస్, అంజయ్య గౌడ్, నాయకులు, తదితరులు ఉన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

కలెక్టరేట్ ఆవరణ,గ్రౌండ్‌ను పరిశీలించిన కలెక్టర్ హరీశ్

జిల్లా కలెక్టరేట్ ఆవరణ,గ్రౌండ్‌ను గణతంత్ర దినోత్సవ వేడుకల కోసం పరిశీలించిన జిల్లా కలెక్టర్ హరీశ్,పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, డిఆర్ఓ లింగ్యానాయక్,జిల్లా అధికారులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 12, ప్రభాతవార్త

తొలిసారిగ గణతంత్ర దినోత్సవ వేడుకలను మేడ్చల్ జిల్లా నూతన కలెక్టరేట్‌లో (ఈ నెల 26వ తేదీన) జరుపుకుంటున్నందున ఈ వేడుకలను ఘనంగ నిర్వహించటానికి జిల్లా కలెక్టర్ హరీశ్, జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, జిల్లా అధికారులతో కలిసి కలెక్టరేట్ ఆవరణను, గ్రౌండ్‌ను పరిశీలించారు. గురువారం మేడ్చల్ జిల్లా నూతన కలెక్టరేట్ ఆవరణను,గ్రౌండ్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగ కలెక్టర్ హరీశ్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలను తొలిసారిగ నూతన జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్నందున సంబంధిత జిల్లా అధికారులు అందరు తగు ఏర్పాట్లు చేయాలన్నారు. దీనికి సంబంధించి జిల్లా అధికారులు అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. వేధికను రంగురంగులతో సిద్దం చేయాలని ఈ విషయంలో ఉద్యానవనశాఖ అధికారులు బాధ్యత వహించాలన్నారు. జిల్లాకు చెందిన పాఠశాలల, కళాశాలల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనను చేయనున్నందున విద్యాశాఖ అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను చేయాలన్నారు. దీనిలో జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, పలువురు వేడుకలను తిలకించటానికి వస్తారని, షామియానాలు, కుర్చీలు, తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతీరాజ్‌శాఖ అధికారులు ఈ విషయంలో పూర్తి బాధ్యత తీసుకోవాలన్నారు. రోడ్లు, ట్రాఫిక్ విషయంలో సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. గణతంత్రదినోత్సవ వేడుకలను ఘనంగ నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు సిద్దం చేయాలని జిల్లా కలెక్టర్ హరీశ్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, డిఆర్ఓ లింగ్యానాయక్, ఆర్‌అండ్‌బి ఇఇ శ్రీనివాసమూర్తి, పిఆర్ ఇఇ రాంమోహన్, కలెక్టరేట్ ఎఒ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్లతో మంత్రి హరీష్ రావు వీడియో కాన్ఫరెన్స్

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

జిల్లాలో కంటి వెలుగు శిబిరాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఆర్థిక వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు. గురువారం మంత్రి హరీష్ రావు వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ రిజ్వి, కమిషనర్ శ్వేతలతో కలిసి కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ పట్ల తీసుకోవాల్సిన చర్యలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తుందని ఈకార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని మంత్రి సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏ చిన్న పొరపాటు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉంటూ కార్యక్రమాన్ని వందశాతం విజయవంతం చేయాలని మంత్రి కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా క్యాంపులను ఏర్పాటు చేసి 100పని దినాలలో నిర్వహించేందుకు పక్కా ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలలో ఉన్న వైద్య బృందాలు సమీప పట్టణాలు, మండల హెడ్ క్వార్టర్‌లతో నైట్ హాల్ట్ చేసేలా కలెక్టర్‌లు చర్యలు తీసుకోవాలని, ఉదయం 8 : 45 వరకు తప్పనిసరిగా బృందాల సభ్యులు క్యాంపు లోకేషన్ చేరుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ నిఖిల మాట్లాడుతూ..జిల్లాలో 42శాతం బృందాల ద్వారా కంటి వెలుగు నిర్వహిస్తున్నామని, మరో రెండు బఫర్ టీంలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉందని జిల్లాకు ఇప్పటి వరకు 39వేల 767 రీడింగ్ గ్లాసెస్ చేరాయని అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మండల స్థాయి మున్సిపల్ స్థాయి కోఆర్డినేషన్ సమావేశాలు నిర్వహించడం జరిగిందని మరికొన్ని గ్రామపంచాయతీ పరిధిలో గురువారం సమావేశాలు నిర్వహించి పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి పనులను పర్యవేక్షించడం జరుగుతుందని కంటి వెలుగు టీములను అవసరమైన ఉత్తర్వులు కూడా అందజేయనున్నట్లు కలెక్టర్ తెలియజేశారు. ఈ నెల 17న ట్రయల్ రన్ కూడా నిర్వహించనున్న ట్లు కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రహుల్ శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్ పాల్వాన్ కుమార్, జడ్పిసిఈఓ జానకి రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ కుమార్, డిఆర్‌డిఓ కృష్ణన్, డిఈఓ రేణుక దేవి, మున్సిపల్ కమిషనర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగుపై అధికారులతో కలెక్టర్ సమావేశం

కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత అధికారులతో కంటి వెలుగు శిబిరాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ కార్యదర్శులు, అంగన్‌వాడీ, ఆశావర్కర్లతో పాటు ప్రజాప్రతినిధులు, రేషన్ షాప్ డీలర్లను భాగస్వాములు చేసూత సమన్వయ సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. కంటివెలుగు శిబిరాల వద్ద టెంట్లు, చైర్స్, టేబుల్స్, తాగునీరు విద్యుత్ తదితర అన్ని ఏర్పాట్లు చేయాల ని అధికారులను ఆదేశించారు. క్యాంపుల నిర్వహణ సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికా రులు చర్యలు చేపట్టాలన్నారు. వైద్య బృందాలకు మండల హెడ్ క్వార్టర్లలో బస చేసే విధంగా వసతి కల్పించాలని, అలాగే టీములకు వాహనాలు ఏర్పాటు చేయాలని సూచించారు. క్యాంపుల నిర్వహణకు 42 టిమ్‌ల అధికారులకు విధులు నిర్వర్తించే విధంగా వెంటనే ఉత్త ర్వులు జారీ చేయాలని అన్నారు. కంటి వెలుగు క్యాంపుల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. గ్రామాలలో ఏ తేది నుండి ఏ తేది వరకు క్యాంపులు నిర్వహిస్తారో అట్టి వివరాలు సిద్ధం చేసి ప్రజలకు ముందస్తుగా తెలియపరచాలన్నారు. వాట్సాప్ గ్రూపులో ఏర్పాటు చేసుకొని పనులను పర్యవేక్షించాలి అన్నారు. ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించి ముసలి, పేద ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని క్యాంపుల ద్వారా లబ్ధి పొందేలా చూడాలని అన్నారు.

చేపలు,రొయ్యల ఉత్పత్తిపై శిక్షణ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 12, ప్రభాతవార్త

మేడ్చల్ జిల్లా నుంచి మత్స శాఖ మహిళా ఔట్లెట్ లబ్ధిదారులు, మహిళా మత్స సహకార సభ్యులు శిక్షణ పొంది సర్టిఫికెట్లను అందుకున్న దృశ్యం

మేడ్చల్ జిల్లాకు చెందిన మహిళా మొబైల్ ఫిష్ రిటైల్ ఔట్లెట్ లబ్ధిదారులు, 15మంది మహిళలకు మత్స శాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు శిక్షణ ఇవ్వటం జరిగిందని మేడ్చల్ జిల్లా మత్స శాఖ అధికారి బి.పూర్ణిమ తెలిపారు. గురువారం ఈ సందర్భంగ ఆమె పేర్కొంటూ మత్స శాఖ కమిషనర్ కార్యాలయం హైదరాబాద్ వారి నుంచి మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబాబాద్ జిల్లాల మహిళా మొబైల్ ఫిష్ రిటైల్ ఔట్లెట్ లబ్ధిదారులకు, మహిళా సంఘ సభ్యులకు చేప,రొయ్యల విలువ ఆధారిత ఉత్పత్తులపై మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం జరిగిందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం నితమ్ గచ్చిబౌలిలో శిక్షణ పొందటం జరిగిందన్నారు. మహిళా సభ్యులకు మత్స శాఖ ద్వారా శిక్షణ పూర్తి అయిన వారికి సర్టిఫికెట్స్ ఇవ్వటం జరిగిందని ఆమె వివరించారు.

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం : బిజెపి

జిల్లెడు చౌదరిగూడ, జనవరి 12,(ప్రభాతవార్త):

తహసీల్దారుకు వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

తెలంగాణ రాష్ట్రంలోని ప్రజల సమస్యలు పరిష్కరించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైపోయిందని బిజెపి రాష్ట్ర నాయకులు శ్రీవర్ధన్‌రెడ్డి, అందె బాబయ్యలు అన్నారు. గురువారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి తహసీల్దారు కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు లక్ష రూపాయలు రుణమాఫి చేస్తామని హామి ఇచ్చి ఇప్పటి వరకు రుణమాఫి చేయలేదని అన్నారు. నూతనంగ ధరణి పోర్టల్ వెబ్‌సైట్ ద్వార రైతులకు కొత్త చిక్కులు వచ్చి పడ్డాయని వారు అన్నారు. వారసత్వంగ వస్తున్న పొలాలు కూడ నేడు ఆన్‌లైన్‌లో కనబడడం లేదని అన్నారు. వాటి సమస్య పరిష్కరానికి అధికారుల వద్దకు వెలితే ఒకరిపై ఒక్కరు బెకాయిస్తున్నారని తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తామని మాట మార్చరని అన్నారు. రైతులకు కేవలం 12గంటల త్రి పెజ్ విద్యుత్ మాత్రమె అందజేస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఇచ్చిన మాటపై రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉండాలని పెర్కొన్నారు. రైతులకు ఉచితంగ ఎరువులు, సబ్సిడిపై విత్తనాలు ఇవ్వకుండ ఇవ్వడం లేదని వారు తెలిపారు. అలాగె 60ఏళ్లు నిండిన రైతులకు నెలకు నూ.5వేల పించన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చాలని అన్నారు. లేని ఏడల బిజేపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం తహసీల్దారు విజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర నాయకుడు మితున్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాలచారి, మండల అధ్యక్షుడు కుర్మయ్య, శివరాజ్, కొనేరు శ్రీనివాస్, సురేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా 2కే రన్

కొడంగల్,జనవరి 12ప్రభాతవార్త

పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్‌లో పాల్గొన్న విద్యార్థులు

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి ఉత్తర్వుల మేరకు గురువారం కొడంగల్ పోలీసుశాఖ అధ్వర్యంలో 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఐ శంకర్, ఎస్సై రవిగౌడ్‌ల అధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్ పోటీల్లో పట్టణంలోని లాహోటీ కళాశాల, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. పట్టణ శివారులోని చౌడేశ్వరీ దేవి ఆలయం నుంచి మిషన్ భగీరథ ఆఫీసు వరకు నిర్వహించిన 2కే రన్ కార్యక్రమంలో ఆయా కళాశాలలకు చెందిన 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో మొదటి విజేతగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థి డి.ప్రభు, రెండవ విజేతగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మొదటి సంవత్సరం బీజెడ్సీ విద్యార్థి బి.రాజులు రాగా మూడవ విజేతగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన కె.అవినాష్‌తో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థి జీ.మోహన్‌లు నిలువడం జరిగిందన్నారు. అలాగే విద్యార్థినిల విభాగంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థిని బి.నందిని మొదటి విజేతగా నిలువగా రెండవ విజేతగా జీ.రాధికతో పాటు మూడవ విజేతగా ఎన్.శిరీషలు నిలువడం జరిగిందన్నారు. అనంతరం విజేతలకు సీఐ బి.శంకర్, ఎస్సై రవిగౌడ్‌లు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీహరి, పోలీసు సిబ్బంది గోపాల్, నిరంజన్, శంకర్. మహిళా పోలీసులు సాయి ఐశ్వర్య, పద్మ, రజియాలతో పాటు హోంగార్డులు శ్యామ్, శంకర్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పకడ్బందీగా నాకాబందీ ఏర్పాటు
-జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

జిల్లాలో అక్రమ రవాణా నెంబర్ ప్లేట్స్ లేకుండా నడిచే వాహనాలే లక్ష్యంగా జిల్లాలో ఆకస్మాత్తుగా నాకాబందీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ కోటిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ...జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ కోటిరెడ్డి పేర్కొన్నారు. జిల్లాలోని పోలీస్ అధికారులందరు కార్యక్రమంలో భాగం అయ్యారని సరైన పత్రాలు లేని నెంబర్ ప్లేట్లు లేని, నకిలీ నెంబర్ ప్లేట్స్ ఉన్న వాహనాలు, ఇతర వాహనాల నెంబర్ ప్లేట్స్ కలిగిన వాహనాలు, నెంబర్ ప్లేట్స్ నుండి నెంబర్‌లను తొలగించిన వాహనాలను మొత్తం కలిపి జిల్లాలో 232 వాహనాలు సీజ్ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఇందులో వికారాబాద్ సబ్ డివిజన్‌లో 97 వాహనాలు, పరిగి సబ్ డివిజన్‌లో 72 వాహనాలు మరియు తాండూరు సబ్ డివిజన్‌లో 63 వాహనాలు సీజ్ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా ప్రజలు తమ వాహనాల పత్రాలు అన్ని తమ వాహనాల నెంబర్ ప్లేట్స్‌లను సరైన రీతిలో పెట్టుకొని పోలీస్ అధికారులు ఆకస్మాత్తుగా నిర్వహించే నాకాబందీ కార్యక్రమాలకు సహకరించాలని ఎస్పీ సూచించారు.

యాసంగి పంటల వివరాలు నమోదు చేయాలి : అధికారి గీతారెడ్డి

మొయినాబాద్, జనవరి 12, ప్రభాతవార్త : యాసంగి పంటల వివరాలు పక్కాగా నమోదుచేయాలని జిల్లా వ్యవసాయ అధికారిని గీతారెడ్డి అన్నారు, గురువారం మొయినాబాద్ మండలంలోని దేవుళ్లపల్లి రెవెన్యూలోగల పంటల పక్రియలో భాగంగా మొయినాబాద్ మండల వ్యవసాయ అధికారిని రాగమ్మతో కలిసి రైతుల పంటలను స్వయంగా పరిశీలించారు, ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారిని ఏఈవోలతో మాట్లాడుతూ యాసంగి పంటల్లో రైతుల సర్వేనెంబర్లు, భైనెంబర్లతో సహ పక్కాగా పంటల నమోదు ప్రక్రియ నమోదుచేయలని సూచించారు, అదేవిధంగా రైతులందరు పిఎం కిసాన్ ఈకెవైసీ చేయించుకోవాలని, రైతులు ఈకెవైసి చేయించుకొనేలా వ్యవసాయ అధికారులు రైతులను ప్రోత్సహించాలని తెలిపారు, ఈకెవైసీ చేయించుకోని రైతలకు వచ్చేవిడతలో డబ్బులు జమకావని కచ్చితంగా రైతులు దృష్టి సారించాలన్నారు, ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మండల వ్యవసాయ అధికారి రాగమ్మ, ఏఈవోలు సునీల్, మహేందర్ రైతులు తధితరులు పాల్గొన్నారు,

మున్సిపల్‌ను అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్, జనవరి 12, (ప్రభాతవార్త) :

సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.

షాద్‌నగర్ పట్టణంలోని ప్రతి వార్డును అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తామని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని వివిధ కాలనీ లో నూతనంగా మంజూరైన సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ... షాద్‌నగర్ మున్సిపాలిటిని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తమ ధ్యేయమని ఆయన అన్నారు. అందులో భాగం గానే పరిగిరోడ్డులోని పోచమ్మ దేవాలయం వద్ద రూ.70.5 లక్షలతో, వెంకటరమణ కాలనీలోని హాజీఎ ల్లి రోడ్డు వద్ద రూ.67.5లక్షలతో, సేవాలాల్ దేవాలయం వద్ద 16 లక్షలతో టీయూఎఫ్ఐడీసీ నిధులతో ఈ సీసీ రోడ్డుల నిర్మాణం చేపడుతున్నామని ఆయన వివరిం చారు. ప్రజలకు అనుగుణంగా ప్రతి కాల నీలో సీసీ రోడ్లు, వీది లైట్లు, అండర్ గ్రౌండ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, జడ్పీ వైస్ ఛైర్మన్ ఈట గణేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజన్, ఆయా కాలనీల కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీ ఏర్పాటు స్తలాన్ని పరిశీలించిన మంత్రి సబితారెడ్డి

కందుకూరు, జనవరి 12, ప్రభాతవార్త:

హైద్రాబాద్ గ్రీన్ ఫార్మా ఏర్పాటులో భూనిర్వాసితులకు రాబోయే పదిహేను రోజులలో పాట్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. గురువారం టిఎస్ఐఐసి సిఎండి నర్సింహ్మారెడి, స్తాని ప్రజాప్రతినిధులతో కలిసి కందుకూరు మండలం బేగరికంచ గ్రామపంచాయతీ మీర్ఖాన్‌పేల రెవెన్యూ పరిధిలో ఏర్పాటు కానున్న ఫార్మా మెడికల్ కాలేజి, హస్పిటల్, ఫార్మా యూనివర్సిటీల ఏర్పాటు చేసే స్తలాలను, భూనిర్వాసితులకు అందజేసే అభివృద్ధి చేసిన హౌసింగ్ ప్లాట్లను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సబితారెడ్డి మాట్లాడుతూ...రాబోయే రోజులలో ఈ ప్రాంతం మరో హైటెక్ సిటీగా మారనుందన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అంతర్ జాతీయ స్థాయిలో హైద్రాబాద్ గ్రీన్ ఫార్మాసిటి ఏర్పాటుకు చర్యలు చేపట్టిందన్నారు. ప్రపంచ స్తాయిలోని పెద్ద ఫార్మా పరిశ్రమలు ఇక్కడకు రానున్నాయని పరిశ్రమల ఏర్పాటు ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. అయితే పరిశ్రమలలో అవసరమైన ఉద్యోగాలకు ఈ ప్రాంతంలోని యువతకు నైపున్య శిక్షణ అందించి పరిశ్రమలలో ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. హైద్రాబాద్ గ్రీన్ ఫార్మా ఏర్పాటు సేకరించిన బూముల నిర్వాసితలకు నష్టపరిహారంతో పాటు నివాస స్థలాలను ఇవ్వడానికి కేసిఆర్ ప్రభుత్వం అంగీకారం తెలిపిందని అమేజాన్ సెంటర్‌కు సమీపంలో 600 వందల ఎకరాలలో అభివృద్ధి పరిచిన ప్లాట్లను అందించడం జరుగుతుందన్నారు. ఈ పాట్లను లబ్దిదారులు నిలుపుకోవాలని రాబోయే రోజులలో ఈ ప్రాంత అభివృద్ధిలో దూసుకు పోతుందని తెలిపారు. త్వరలో మెడికల్ కాలేజి నిర్మానానికి హస్పిటల్ నిర్మానానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రాంతం అభివృద్ధిలో ప్రజలు బాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బి జంగారెడ్డి, ఎఎంసి చేర్మెన్ యస్ సురేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చేర్మెన్ డి చంద్రశేకర్, స్తానిక సర్పంచ్ సరళ పాండు, ఎంపిజిసి కాకి రాములు, గొరిగె రాజు, చంద్రశేకర్ తదితరులు పాల్గొన్నారు.

పార్కులను సందర్శించిన అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య

నాగారం జనవరి12, ప్రభాతవార్త :

నాగారం పురపాలక సంఘం పరిధిలోని రాంపల్లిలోని నర్సరీలు యాదాద్రి పార్కులను జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. నర్సరీలలోని మొక్కలను సంరక్షించి రాబోయే హరిహారం కార్యక్రమానికి కావలసిన మొక్కలను నాటుటకు నర్సరీల నుండి సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ కూడా హరితహారంలో నాటిన మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వాణిరెడ్డి, మేనేజర్ చంద్రశేఖర్, డిఈ రఘు, మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యను పరిష్కరించిన కౌన్సిలర్

కొత్తూర్, జనవరి 12, ప్రభాతవార్త :

కొత్తూర్ పురపాలికలోని నారాయణగూడ, భవానినగర్ కాలనీలో బుధవారం ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో సాయంత్రం 6గంటల నుండి కరెంట్ లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో 6వ వార్డు కౌన్సిలర్ వీరమోని హేమదేవేందర్‌ముదిరాజ్ వెంటనే స్పందించి కరెంట్ అధికారులతో మాట్లాడి స్థానిక కరెంట్ అధికారులు అందుబాటులో లేకున్న ఇతర ప్రాంతాల నుండి కరెంట్ హెల్పర్లను పిలిపించి క్రేన్, బొల్లోరా గూడ్స్ వాహన సహాయంతో వెంటనే నూతన ట్రాన్స్‌ఫార్మర్ అమర్చి కాలనీలో విద్యుత్ సమస్యను పరిష్కరించారు. దీంతో కాలనీవాసులు దేవేందర్‌ముదిరాజ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

కంటివెలుగు విజయవంతానికి అందరూ సహకరించాలి: జడ్పీచైర్మన్

-నిర్వహణపై సర్పంచ్, ఎంపిటిసిలకు మధ్య వాగ్వాదం

-కంటివెలుగులో నిధులు, ఆపరేషన్లు లేవు: ఎంపిపి

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, చిత్రం ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ఘట్‌కేసర్, జనవరి 12, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 18 నుంచి చేపట్టనున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు విజయవంతం చేసేందుకు సహకరించాలని మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చం ద్రారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాలులో గురువారం ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన కంటివెలుగు కార్యక్రమం నిర్వహణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర భంగా జడ్పీచైర్మన్ శరత్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 79 బృందాలు గ్రామాలు, పట్టణాల్లో కంటి వెలుగు ద్వారా పరీక్షలు చేసి నేత్ర వ్యాధులతో బాధపడుతున్న వారికి కళ్లజోళ్లు పంపిణీ చేస్తారని తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయాలు, కమ్యూనిటీహాలు, గ్రంధాలయ భవనాలు, ఇతర భవనాల్లో ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేవిధంగా వైద్యులు కంటివెలుగు శిభిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. మండలంలో రెండు బృందాలు షెడ్యూల్ ప్రకారం కంటివైద్య శిభిరాలను నిర్వహిస్తారని అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయకంతో పని చేసి కంటి వెలుగును విజయవంతం చేయాలన్నారు. ఎంపిపి సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కంటివెలుగుకు నిధులు కేటాయించకుండా గొప్పగా ప్రచారం చేస్తుందన్నారు. నామమాత్రంగా పరీక్షలు చేసి కళ్ల అద్దాలు ఇస్తారని, నేత్ర వ్యాధి గ్రస్తులకు ఆపరేషన్లు చేసి చూపు మెరుగుపరిచేలా సక్రమంగా సేవలు అందించాలని పేర్కొన్నారు. వైద్యులు, సిబ్బంది కొరతతో సరైన వసుతులు లేకుండా రోజులకు 300 మంది కంటిపరీక్షలు చేయడం వీలు కాదని కంటివెలుగుకు ప్రభుత్వం ఎన్ని నిధులు ఇస్తుందో ప్రకటించాలని డిమాండ్ చేశారు. కంటి వెలుగు నిర్వహణ, నిధుల విషయంలో అధికారపార్టీ సర్పంచ్ వెంకటేశ్‌గౌడ్, కాంగ్రెస్‌పార్టీ ఎంపీటీసీలు రవి, భాస్కర్‌లకు మధ్య తీవ్ర వాగ

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నాగారం జనవరి12,ప్రభాతవార్త :
నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 9వ.వార్డు అభివృద్ధి పనులకు కమిషనర్‌తో కలిసి నాయకులు శంకుస్థాపన చేశారు.వార్డు పరిధిలోని ఎస్‌వి నగర్ ,బాపూజీ నగర్ కాలనీలలో మున్సిపల్ నిధుల నుండి సుమారు 7.30లక్షల రూపాయలతో గురువారం సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్,కమిషనర్ వాణిరెడ్డి,స్థానిక కౌన్సిలర్ కొమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి,మోకు రేణుక జగన్మోహన్ రెడ్డి, కాలనీ అధ్యక్షుడు యాకయ్య,సత్యంరాజు,గోపాల్ రెడ్డి, శ్రీనివాస్,సుధాకర్,సోనరామ్,చంద్రయ్య,రమేష్,కొండల్ రెడ్డి, నరసింహ,శ్రీకాంత్,లక్ష్మణ్,శ్రీనివాస్ రావు,నరసింహ, విజయ్,వర్క్‌ఇన్స్ పెక్టర్ సురేష్,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వార్డు అభివృద్ధికి కృషి : సబిత ఆంజనేయులు గౌడ్

నాగారం జనవరి12,ప్రభాతవార్త :
వార్డు అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నాగారం మున్సిపల్ కౌన్సిలర్ గూడూరు సబిత ఆంజనేయులు గౌడ్ అన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని 7వ.వార్డులో అభివృద్ధి పనులకు ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డికి పుష్పగుచ్చములు అందజేసి అభినందనలు తెలిపారు.వార్డు పరిధిలోని శిల్పనగర్ కాలనీలో మున్సిపల్ జనరల్ ఫండ్ నుండి సుమారు 15లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక కౌన్సిలర్ గూడూరు సబిత ఆంజనేయులు గౌడ్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...వార్డులో జరిగే ఏ కార్యక్రమానికైనా అధిక సంఖ్యలో కాలనీ వాసులు ఉత్సాహంతో పాల్గొంటారని కమిషనర్ అభినందించారు.అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే తగు చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భాషా భాయ్,సంజయ్ భరద్వాజ్, అనిల్,నాగరాజు,వెంకటేశ్వరరావు,మాధవి,జోష్న,రాజేశ్వరి ,ప్రభావతి,మమత,కాలనీ వాసులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

యువకులు స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలి

స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎంపిపి ఇందిర,సర్పంచ్ తుంగ ధర్మేందర్

కీసర,జనవరి12,ప్రభాతవార్తః
ప్రతి ఒక్క యువకులు స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలని మండల ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ అన్నారు.గురువారం చీర్యాల చౌరస్తాలోని స్వామి వివేకానంద స్వామి విగ్రహానికి 160వ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ స్వామి వివేకానందుని జీవితం ఎంతో స్ఫూర్తి దాయకమని,యువకులలో ఎంతో చైతన్యం నింపారని అటువంటి మహనీయుని జీవితాన్ని అదర్శంగా తీసుకుని యువకులంతా ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుంగ ధర్మేందర్,ఉపసర్పంచ్ జిల్లాల తిరుమల్‌రెడ్డి,మేడ్చల్ జిల్లా రూరల్ బిజేపి అధ్యక్షులు పట్లోళ్ల విక్రంరెడి,వార్డు సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు విజయవంతం చేయాలి : చైర్‌పర్సన్

కంటి వెలుగు అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి

మేడ్చల్. జనవరి 12. ప్రభాతవార్త ః అందరికి కంటి చూపు బాగుండాలని ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 18 నుండి నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి కోరారు. మున్సిపల్ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, అందులో భాగంగా ప్రజలందరికి కంటి పరీక్షలు చేసి, చికిత్స చేయిస్తుందని తెలిపారు. 18 వ తేది నుండి నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకుని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాములు, కౌన్సిలర్లు మల్లికార్జున్ ముదిరాజ్,బాల్‌రాజ్, హేమంత్‌రెడ్డి, అంగన్‌వాడి టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ మాజీ సర్పంచ్ రాజేశ్వర్ గౌడ్ జయంతి

జ్ఞాపకార్థంగా సీసీ కెమెరాలు ఏర్పాటు

మేడ్చల్. జనవరి 12. ప్రభాతవార్త ః
మేడ్చల్ మాజీ సర్పంచ్, దివంగత నేత రాజేశ్వర్ గౌడ్ (చిలుక రాజు) జయంతిని పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి వివిధ పార్టీల నేతలు, ప్రజా ప్రతినిదులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జయంతి సందర్భంగా ఆయన తనయుడు, మేడ్చల్ మున్సిపల్ ఆరవ వార్డు కౌన్సిలర్ మణికంఠ గౌడ్ తండ్రి జ్ఞాపకార్థంగా రూ 5 లక్షల స్వంత ఖర్చుతో వార్డులో సీసీ కెమరాలు, రూ. 2 లక్షలతో 400 మీటర్ల విద్యుత్ సర్వీస్ వైరును ఏర్పాటు చేయించారు. ఈ సీసీ కెమరాలను మేడ్చల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, అభిమాన సంఘాల నేతలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

విక్రయదారుల డిమాండ్‌కు తగ్గట్టుగా అన్ని రకాల మద్యం ఇస్తున్నాం

-రాష్ట్ర బివరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్

దేవరయాంజాల్‌లో ఉన్న హైదరాబాద్-2ఎక్సైజ్ (మద్యం నిల్వల) డిపోను సందర్శించిన రాష్ట్ర బివరేజెస్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్

శామీర్‌పేట, జనవరి 12, ప్రభాతవార్త
విక్రయదారుల డిమాండ్‌కు తగ్గట్టుగా అన్ని రకాల (మద్యం) బ్యాండ్‌లు అందిస్తున్నామని రాష్ట్ర బివరేజెస్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్ అన్నారు. గురువారం శామీర్‌పేట మండలంలోని దేవరయాంజాల్ లో ఉన్న హైదరాబాద్-2 ఎక్సైజ్ డిపోను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగ చైర్మన్ గజ్జెల నాగేశ్ విలేకరులతో మాట్లాడుతూ డిపోలో ఉండే ఉద్యోగులు, హమాలీలకు ఉన్న చిన్న చిన్న ఇబ్బందులను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు. రాష్ట్రంలో అవసరం ఉన్న చోట మరిన్ని డిపోలను పెంచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్-2డిపో ఉద్యోగుల పనితీరు బాగుగ ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి దేశవ్యాప్తంగ కెసిఆర్ లాంటి నాయకత్వం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. తెలంగాణలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడ లేవన్నారు. తొమ్మిదేళ్ల కెసిఆర్ పాలనలో అన్ని వర్గాలు సంతోషంగ ఉన్నట్లు వివరించారు. రానున్న రోజుల్లో సిఎం కెసిఆర్ ప్రధానమంత్రి కావాలని ఆశాభావంను గజ్జెల నాగేశ్ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ డిపో ఎక్సైజ్ ఇఎస్ ఉజ్వల, ఎక్సైజ్ అధికారి శోభారాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : ఎంపిపి హరికమురళీగౌడ్

శామీర్‌పేట, జనవరి 12, ప్రభాతవార్త
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది ప్రజలను భాగస్వామ్యం చేస్తూ విజయవంతం చేయాలని మూడుచింతలపల్లి మండల ఎంపిపి వి.హరికమురళీగౌడ్ సూచించారు. గురువారం మూడుచింతలపల్లి మండల పరిషత్ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమం అమలు కోసం ఎంపిటిసిలు,సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వైద్యులు,సిబ్బంది, ఆశవర్కర్లకు అవగాహణ సమావేశం నిర్వహించారు. దీనిలో మండల స్పెషల్ ఆఫీసర్, జడ్పీ డిప్యూటీ సిఇఓ సరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఎంపిపి వి.హరికమురళీగౌడ్ మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ నుంచి మూడుచింతలపల్లి మండలంలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం అవుతున్నందున ప్రజలు పాల్గొని సద్వినియోగం చేసుకోవటానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. గ్రామాలలో కంటి వెలుగు శిబిరాలు నిర్వహించనున్నందున తగు ఏర్పాట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఏర్పాట్లు చూడాలన్నారు. 18వ తేదీన ముందుగా మూడుచింతలపల్లిలో, కొల్తూర్ గ్రామాల్లో కంటి వెలుగు శిబిరాలు ప్రారంభం అవుతాయని, ఆ తరువాత మిగతా గ్రామాల్లోనూ జరుగనున్నట్లు తెలిపారు. గ్రామాల వారీగ కంటి వెలుగు శిబిరాల తేదీలను ఖరారు చేసి ఇవ్వటం జరిగిందని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆమెతో పాటు మండల స్పెషల్ ఆఫీసర్,జడ్పీడిప్యూటీ సిఇఓ సరిత, ఇన్‌చార్జి ఎంపిడిఓ బి.రవి, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, వైఎస్ ఎంపిపి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక సర్పంచు జామ్ రవి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, వైద్యులు, ఆశవర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మా మాకేందుకు ఈ పుత్రశోకం

-పండుగ వేళలో అపశృతి..విద్యార్థి దుర్మరణం

-కన్నీటి సంద్రంలో రంగాపూర్,పిట్టలగూడ గ్రామాలు

నందిగామ జనవరి12,ప్రభాతవార్త :
మైసమ్మ తల్లీ వేడుకలు జరిగే కొన్ని గంటల్లోనే ఆపశృతి చోటు చేసుకుంది.ఇంటిల్లి పాది బంధువర్గంతో మైసమ్మతల్లీకి బోనం సమర్పించి,నైవేద్యం పెట్టి మొక్కు చెల్లించుకుందామన్నా ఆ ఇంట్లో తీవ్ర విషాదం నెలకొంది.గుండెలను సైతం పిండి చేసే ఈ హృదయ విదారకమైన సంఘటన నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో గురువారం ఉదయం చోటు చేసుకుంది.సంఘటన వివరాల్లోకి వెళ్లితే కుటుంబ సభ్యుల కథనం ప్రకారం ..రంగాపూర్ గ్రామానికి చెందిన రైతు తోట సిదేశ్వర్ చంద్రాయన్ గూడ శివారులో ఉన్న బంగారు మైసమ్మ దేవతకు గురువారం బోనంతో నైవేద్యం పెట్టిం విందు ఏర్పాటు చేసేందుకు సర్వం సిద్ధమైయ్యారు.ఇంటి నుండి వెళ్లేముందు మార్గంలో ఉన్న మల్లయ్య చెరువుకట్టపై ఉన్న కట్టమీది మైసమ్మదేవతకు కొబ్బరికాయ కొట్టి మొక్కి రమ్మని తన కుమారుడు తోట విష్ణువర్ధన్ (13)కు చెప్పారు.దీంతో తన పెద్దనాన్న కొడుకు చందును మోటార్ సైకిల్‌పై ఎక్కించుకోని వెళ్లి అమ్మవారికి మొక్కి కొబ్బరికాయ కోట్టారు.తిరుగు ప్రయాణంలో వస్తుండగా మోటర్ సైకిల్ అదుపుతప్పి పడిపోయింది.ఈ ప్రమాదంలో ఇరువురికి తీవ్రగాయాలై రక్తపుమడుగులో పడి ఉన్నారు.విష్ణువర్ధన్‌కు తలకు తీవ్ర గాయాలై రక్తం ఎరులై పారడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లి చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుండగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.పరిస్థితి విషయమించిన విష్ణువర్ధన్ చికిత్స పొందుతూ మృతి చెందారు.విష్ణువర్ధన్ 8వ.తరగతి చదువుతున్నట్లు కుటుంబ సభ్యులు విచారం వ్యక్తం చేశారు.ఉన్నా ఒకానొక కుమారుడు ఆకాలంగా రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడంతో అతని తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు, బంధువర్గం దిక్కులు పెక్కుటిల్లేలా రోధించిన తీరు అక్కడున్నవారిని కంట తడిపెట్టించింది.అమ్మా మైసమ్మ తల్లీ మేం ఎం పాపం చేశాం?మాకు పుత్రశోకం మిగిల్చావు? ఉన్న ఒకన్నోక కుమారుని మాకు దూరం చెశావు..మాకిక దిక్కేవరని? కన్నీటి పర్యంతమయ్యారు.ఈ సంఘటనతో రంగాపూర్ ,పిట్టెల గూడెం గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.ఈ ఘటనపై విష్ణువర్ధన్ కుటుంబీకుల ఫిర్యాదు మేరకు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.ఈ విషాద సంఘటన అనంతరం సర్పంచ్ ఎనుగొండ రమేష్ గౌడ్,వార్డు సభ్యులు తోట మహేందర్,కల్వకోలు శేఖర్,బిఆర్ఎస్ నాయకులు జింకల చంద్రశేఖర్,ఆవుల ఆంజనేయులు,తదితరులు హుటాహుటిన హైదరాబాద్ ఉస్మాని యా ఆసుపత్రికి తరలివెళ్లారు.పోస్టుమార్టం అనంతరం విద్యార్థి విష్ణువర్ధన్ అంత్యక్రియల కోసం సహాయక చర్యలు చెపట్టారు.విద్యార్థి ఆకాల మృతి పట్ల పలువురు బిఆర్ఎస్, కాంగ్రెస్,బిజెపి నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

జిల్లెడు చౌదరిగూడ, జనవరి 12,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఎదిర ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులుగా, మండల, జిల్లా విద్యాధికారులుగా వ్యవహరించి పలువురిని ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాల్‌రాజు, ఎంపిటిసి సత్యప్రమోద్‌రావు, పాఠశాల ప్రదానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద జీవితం యువతకు ఆదర్శం

-జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురదీర్

చేవెళ్ళ, జనవరి 12, ప్రభాతవార్త
స్వామి వివేకానంద జీవితం యువతకు అదర్శంగా నిలుస్తుందని కమ్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురదీర్ అన్నారు. గురువారం కమ్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జాతీయ యువజన దినోత్సవం, సంక్రాంతి పండుగను పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, బాలికలకు రంగవల్లి పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురదీర్ మాట్లాడుతూ చికాగోలో సర్వమత సమ్మేళనంలో భారతీయ సంస్కృతిని,దేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ దేశాలకు చాటిచేప్పి మహనీయకుడు స్వామి వివేకానంద స్వామి అన్నారు. యువత అయనను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. వ్యాస రచన పోటీలను, రంగవల్లి పోటీలల్లో విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాపురెడ్డి, శంకర్, వసీం, రుమాన, జ్యోతి, ఉమాదేవి,దేవి తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటాం

చెక్కును అందజేస్తున్న జడ్పీటీసీ

షాబాద్, జనవరి 12, ప్రభాతవార్త :
ఆపదలో ఉన్న ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటామని షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి తెలిపారు. గతంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాలు కోల్పోయిన ఎల్గొండగూడ గ్రామానికి చెందిన మమతకు రూ.2.50లక్షల సీఎం సహాయనిధి చెక్కును అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు ప్రభుత్వం సీఎం సహాయనిధి అందిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదంలో గాయఎ డి కాలు కోల్పోయిన మమత కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ మధుకర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, నర్సింహ్మా రెడ్డి, శ్రీశైలంగౌడ్, శివకుమార్, రాందేవ్, ముఖ్‌రంఖాన్, శేఖర్‌రెడ్డి ఉన్నారు.

కొండకల్ పాఠశాలలో ఘనంగా ముగ్గుల పోటీలు

ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

శంకర్‌పల్లి, జనవరి 12, ప్రభాతవార్త :
సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని శంకర్‌పల్లి మండల పరిధిలోని కొండకల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ముగ్గుల పోటీల్లో చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు వేసిన రంగవళ్లలతో శోభాయమానంగా మారింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ముగ్గులను పరిశీలించి విద్యార్థుల ప్రతిభాను కొనియాడారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ.విద్యాకర్, ఉపాధ్యాయులు యాదమ్మ, రామకృష్ణ, కుసుమకుమారి, కెకె అంజిరెడ్డి, రఘునందన్‌రెడ్డి, ఎం.శ్రీనివాస్, సి.రాములు, జంగయ్య, రాధ, హరికృష్ణ, సుజాత, యాదయ్య, వెంకటేశం, అరుందతి ఉన్నారు.

మాణిక్యం రావు ఠాక్రేను కలిసిన కౌన్సిలర్ శాంతమ్మ

షాద్‌నగర్, జనవరి 12, (ప్రభాతవార్త) : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీగా నూతనంగా నియమితులైన మాణిక్యం రావు ఠాక్రేను గురువారం హైదరాబాదర్‌లోని గాంధీ భవన్‌లో టీపీసీసీ సభ్యురాలు, షాద్‌నగర్ 8వ వార్డు కౌన్సిలర్ శాంతమ్మ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాణిక్యం రావు ఠాక్రేకు పుష్పగుచ్చం అందజేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టే పాదయాత్ర ద్వారా మరింత ఉత్సహంతో పార్టీ నాయకులు కార్యకర్తలు పని చేస్తారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. మాణిక్యంరావు ఠాక్రేను కలిసిన వారి లో పార్టీ సీనియర్ నాయకుడు సుధీర్, షాద్‌నగర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదోడు ఓ ఇంటివాడైతేనే కదా నిజమైన సంతోషం

- పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్, జనవరి 12, (ప్రభాతవార్త) :
పేదరికంతో సతమతమవుతు ఉండటానికి సొంత ఇల్లు లేకుండా ఉంటే ఆ పేదోడు ఎలా సంతోషంగా ఉంటాడు అని ఆలోచించిన పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి తన సొంత నిధులతో ఫరూఖ్‌నగర్ మండలం బుచ్చిగూడ గ్రామానికి చెందిన బోడ జానంపేట అంజయ్య కుటుంబానికి పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సొంత ఇంటిని కట్టించి ఇచ్చారు. గురువారం ఈ మేరకు ఆ పేద కుటుంబ సభ్యులు గృహాప్రవేశం చేస్తుండటంతో పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి రమాదేవి దంపతులు ఇద్దరు దగ్గర ఉండి ఆ పేద కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు అందజేసి గృహప్రవేశాన్ని జరిపించారు. అనంతరం బోడ జానంపేట అంజయ్య కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.... తమకు ఉండటానికి ఇళ్లు లేక చాలా ఇబ్బందులు పడ్డామని, తమ సొంతింటి కలను తీర్చి పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి దంపతులకు ఎప్పటికి రుణపడి ఉంటామని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ రిజర్వేషన్ పోరాట సమితి నాయకుడు బలరామ్, మోహన్ సింగ్‌నాయక్, దొడల వెంకటేష్‌యాదవ్, ఆకుల ప్రదీప్, సుభాష్‌రెడ్డి, గణేష్‌నాయక్, అఖిల్, వరుణ్, అభిరామ్, పవన్, తదితర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సీఎం ఆర్ఎఫ్ చెక్కు అందజేత

చౌదరిగూడలో సీఎం ఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న సర్పంచ్ రమాదేవి

ఘట్‌కేసర్, జనవరి 12, ప్రభాతవార్త:
ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ అనుబంధ గ్రామం మక్తాకు చెందిన ముంత చిన్న యాదగిరి అనారోగ్యంతో మృతిచెందడంతో సర్పంచ్ బైరు రమాదేవి అతని కుటుంబానికి సీఎం ఆర్ఫ్ చెక్కును అందజేశారు. మక్తా గ్రామానికి చెందిన యాదగిరి అనారోగ్యంతో ఓప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 6 నెలల క్రితం మృతిచెందాడు. ఈమేరకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కోసం ధరఖాస్తు చేసుకోగా రూ.1,25,000లు మంజూరు అయ్యాయి. గురువారం మక్తాలో యాదగిరి కుటుంబసభ్యులతో మాట్లాడిన సర్పంచ్ బైరు రమాదేవి అతని భార్య లక్ష్మమ్మకు రూ.1.25 లక్షల చెక్కును అందజేశారు. వార్డుసభ్యులు బైరు లక్ష్మణ్‌గౌడ్, మంచాల సుధాకర్ తదితరులు ఉన్నారు.

ప్రణాళికబద్ధంగా చదువుకోవడంతోనే మంచి ఫలితాలు పొందవచ్చు

వ్యక్తిత్వ వికాస నిపుణుడు శ్రీనివాస్

అన్నోజిగూడ జడ్పీ పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడం కొరకు పలు సూచనలు చేస్తున్న వ్యక్తిత్వ వికాస నిపుణుడు శ్రీనివాస్ రావు.

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 12, ప్రభాతవార్త: పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించడానికి ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు డాక్టర్ మహిపతి శ్రీనివాస్ రావు అన్నారు. మండలంలోని ప్రతాప సింగారం, అన్నోజిగూడలోని జడ్పీ పాఠశాలల్లో విద్యార్థులకు పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించడానికి ఒత్తిడిని జయించండి అనే కార్యక్రమంపై మోటీవేషన్ కార్యక్రమం నిర్వహించారు. స్ఫూర్తీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో దాదాపు 150 మంది విద్యార్థులకు పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడం కొరకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కుంటోళ్ల యాదగిరి, ప్రధానోపాధ్యాయులు రవికుమార్, గౌరీశంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

షాబాద్, జనవరి 12, ప్రభాతవార్త :
ఉపాధ్యాయుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి తెలిపారు. గురువారం షాబాద్‌లో పీఆర్టీయూ సంఘం 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బదిలీలు, ప్రమోషన్లు, పండిట్, పీఈటీ, సీపీఎస్ రద్దు కోసం సంఘం తీవ్రంగా కృషి చేస్తుందని, సమస్యలు త్వరలోనే పరిష్కారమవుతాయన్నారు. ఈకార్యక్రమంలో ఎంఈవో శంకర్‌రాథోడ్, సంఘం అధ్యక్షులు సుదర్శన్, గౌరవ అధ్యక్షులు యాదయ్య, ప్రధాన కార్యదర్శి కృష్ణ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, విజయలక్ష్మి, జంగయ్య, దశరథ్‌రెడ్డి, డేవిడ్‌రెడ్డి, గణేష్‌రెడ్డి, అంజయ్య, రవీందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఖాజాపాషా, హన్మంత్, గణేష్, ఆంజనేయులు, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

స్వామి వివేకానందుడు దేశానికే స్ఫూర్తి

విఆర్ సెరినిటిలో స్వామి వివేకానంద సామి చిత్ర పటానికి పూలమాల వేసి వివాళులు అర్పిస్తున్న సర్పంచ్ మాధురి

ఘట్‌కేసర్ చందుపట్లగూడలో స్వామి వివేకానంద విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, వైస్‌చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు

మేడ్చల్ పట్టణంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నేతలు

అవుశాపూర్‌లో స్వామి వివేకానందుడి జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి తదితరులు.

గుండ్లపోచంపల్లిలో వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసిన బిజెపి నాయకులు

కీసర మండలంలో
కీసర,జనవరి12,ప్రభాతవార్తః కీసర విఆర్ సెరినిటిలో స్వామి వివేకానంద 160వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిధిగా విచ్చేసిన సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేష్ స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం జ్యోతి ప్రజ

గ్రామర్ స్కూల్‌లో అలరించిన ముగ్గుల పోటీలు

ముగ్గులు వేస్తున్న విద్యార్థుల తల్లులు

ఆమనగల్లు, జనవరి12, ప్రభాతవార్త: ఆమనగల్లు పట్టణంలోని ఆమనగల్ గ్రామర్ హైస్కూల్‌లో గురువారం నిర్వహించిన ముగ్గుల పోటీలు అందరిని అలరించాయి. సంక్రాంతి పండుగ పురష్కరించుకుని పాఠశాల యాజమాన్యం విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేసింది. పేరెంట్స్ నుండి విశేష స్పందన లభించింది. ఆకట్టుకునే రంగులతో ముగ్గులను తీర్చిదిద్ది చూపరులను విశేషంగా ఆకట్టుకున్నారు. ముగ్గుల పోటీల నిర్వహణతో పాఠశాలలో సందడి నెలకొని పండగ వాతావరణం ఏర్పడింది. చిన్నారులు సంప్రదాయ దుస్తులతో హాజరై అలరించారు. పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి పాఠశాల యాజమాన్యం బికుమాండ్ల ప్రదీప్‌కుమార్, అవ్వారి శివలింగం, ఆమనగంటి సంజీవ్‌కుమార్, కోట్ల వెంకటేశ్, అవ్వారి శైలజశివకుమార్‌లు హాజరై బహుమతులు అందజేశారు. అలాగే పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఈ. సుమతి, ఆసియా, డి. రమాదేవి, సమ్రీన్, జి, కవిత, పి. శోభారాణి, పి. సునీత, సరస్వతి తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు వస్తు సామాగ్రి పంపిణీ

ఆమనగల్లు, జనవరి12, ప్రభాతవార్త: విద్యార్థులు ఒత్తిడి లేని విద్యనభ్యసించి ఇష్టంతో చదవి ఉన్నత స్థాయికి చేరుకోవాలని లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఉపాధ్యక్షుడు, ప్రముఖ సంఘ సేవకుడు పాపిశెట్టి రాము అన్నారు. విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యపడుతుందని ప్రతి విద్యార్థి కలలను కనివాటి సాకార దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఆమనగల్లు పట్టణంలోని శృతిలయ కల్చరల్ అకాడమీ భవన్‌లో గురువారం స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు, పాపిశెట్టి రాము జన్మదినం కార్యక్రమాన్ని నిర్వహించారు. జన్మదినం పురష్కరించుకుని పాపిశెట్టి రాము ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, ప్యాడ్లు, పెన్నులు ఇతర సామాగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి ప్రసంగించి సమాజాభివృద్ధిలో విద్యార్థుల పాలు పంచుకోవాలని సూచించారు. అనంతరం పాపిశెట్టిరాము కళ్యాణి దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శృతిలయ కల్చరల్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు దార్ల చిత్తరంజన్‌దాస్, పద్మ, అకాడమీ సలహాదారులు వల్లభదాసు తిరుపత్తయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, సభ్యులు అభినవ్‌రెడ్డి, అఫీజ్, శంకర్, ఉపాధ్యాయులు పద్మజ్యోతి, చందర్, మహేశ్, ధనలక్ష్మి, సరిత, విద్యార్థులు పాల్గొన్నారు.

అంతారం గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

తలకొండపల్లి జనవరి12,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల అంతారం గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ ప్రీమియర్ లీగ్ ఏపిల్ 9 క్రికెట్ టోర్నికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...క్రీడాలు యువకులకు ఎంతో దహదపడతాయని గ్రామాలల్లో ఉన్న యువకులు క్రీడా రంగంలో రాణించాలని పేర్కొన్నారు. అదే విధంగా మొదటి బహుమతిగా 10వేల 116ను శ్రీనివాస్ యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటయ్య, రాములు యాదవ్, మాజీ సర్పంచ్ చంద్రయ్య యాదవ్, నరేష్ గౌడ్, శ్రీను, వెంకటయ్య, యాదగిరి, మహేష్, అంతారం గ్రామ క్రికెట్ ఆర్గనైజర్స్ తిరుపతి, నరసింహ గౌడ్, కృష్ణ, కుమార్, క్రీడాకారులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

తలకొండపల్లి జనవరి12,ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని యుటిఎఫ్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు అన్నారు. గురువారం తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన గ్రామంలో యుటిఎఫ్ మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కమిటీ నాయకులు రాములయ్య ముఖ్యఅతిథిలుగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 13,14న రంగారెడ్డి జిల్లా పరిధిలోని హైదరాబాద్ సమీపంలో గల మన్నెగూడలో యుటిఎఫ్ రాష్ట్ర 5వ మహాసభలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయుల పనితీరు విద్యార్థుల స్థితిగతుల, తల్లిదండ్రుల అభిప్రాయాలు, ప్రభుత్వ నిబంధనలు తదితర విషయాలపై కూలకుశంగా చర్చించనున్నట్లు వారు తెలిపారు. తలకొండపల్లి మండలంలోని అన్ని పాఠశాల ఉపాధ్యాయులు యుటిఎఫ్ సభ్యులు విధిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రాములయ్య, శ్రీనివాసులు, అధ్యక్షుడు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి సురేష్, కమిటీ నాయకులు, తదితరులున్నారు.

మొగుళ్లవంపులో బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమం

బాలికల తల్లిదండ్రులను సన్మానిస్తున్న దృశ్యం

యాచారం, జనవరి 12 ప్రభాతవార్త

మండల పరిధిలోని మొగుళ్లవంపు గ్రామంలో గురువారం ఇబ్రహీంపట్నం ఐసిడిఎస్ అధికారి శాంతశ్రీ ఆధ్వర్యంలో బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలను పుట్టనిద్దాం, రక్షిద్దాం, బ్రతకనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం అనే నినాదంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఉన్న ఇద్దరు బాలికల తల్లిదండ్రులను పిలిపించి పిల్లలచే కేక్ కట్ చేయించి తల్లిదండ్రులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు తులసి, అరుణ, మహిళా వార్డు సభ్యులు, మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

జిల్లెడు చౌదరిగూడ, జనవరి 12,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామ యువకులు బహుమతులు ప్రధానం చేశారు. గురువారం స్వామి వివేకానంద జయంతిని పురష్కరించుకుని విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచణ పోటీలు నిర్వహించారు. ఈ పోటిల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గ్రామ యువకులు జాలారి నరేందర్, గంపల నరేష్‌లు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యం, రత్నం, వెంకట్ రావు, శోభరాణి, సర్పంచ్ భూపాలచారి, సత్యం, నరేష్ తదితరులు ఉన్నారు.

ఆమనగల్లులో ఏబివిపి, బిజేపి శ్రేణులతో కలిసి వివేకానందునికి నివాళులు అర్పిస్తున్న ఆచారి

వెల్జాల్ గ్రామంలో వికానందుడి విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

పద్మారంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేస్తున్న సర్పంచ్ లక్ష్మీసుధ నర్సింహులు

కొందుర్గులో స్వామి వివేకానంద చిత్రపటాని పూలమాలలు వేసి నివాలుళర్పిస్తున్న నాయకులు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి

ఆమనగల్లు మండలంలో

ఆమనగల్లు, జనవరి12, ప్రభాతవార్త: ఆమనగల్లు మండల కేంద్రంలో ఏబివిపి ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. నగర కార్యదర్శి పురుగుల శివ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 160వ జయంతి వేడుకలను చేయగా, కార్యక్రమానికి జాతీయ ఓబిసి కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కండె హరిప్రసాద్, చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, కౌన్సిలర్లు చెక్కాల లక్ష్మణ్, నాయకులు గోరటి నర్సింహ్మా, చెన్నకేశవులు, బైకని శ్రీశైలంయాదవ్‌లు ముఖ్య అథితులుగా హాజరై స్వామి వివేకానందునికి ఘనంగా నివాళులు అర్పించారు. దేశానికి పట్టుకొమ్ములు యువతనేనని, స్వామి వివేకానంద చూపిన మార్గంలో యువత పయనించాలని ఆచారి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏబివిపి నగర కేల్ ఇంచార్జీ లండం మల్లేశ్, ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోరటి భరత్, నాయకులు నరేష్‌గౌడ్, సురేష్, శ్రీధర్, తరుణ్, శివ, శంకర్, సురేష్, సాయి, శివచారి, దినేష్, ఎర్రవోలు మహేశ్, హిందూ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో.....

స్వామి వివేకానంద 160వ జయంతి వేడుకలను పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ కన్వినర్ పత్యనాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జడ్పిటిసి అనురాధపత్యనాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై బిఆర్ఎస్ పార్టీ నేతలతో కలిసి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో చుక్క నిరంజన్‌గౌడ్, తల్లోజు రామకృష్ణ, దేరంగుల వెంకటేశ్, గుత్తి బాలస్వామి, ఎంగలి బాలకృష్ణ, రమేశ్‌నాయక్, వడ్డెమోని శివకుమార్, ఎనుముల రమేశ్, మల్లేశ్‌నాయక్, జంతుక అల్లాజి, వంకేశ్వరం భీమయ్య, గణేశ్‌నాయక్, వస్పుల రంజిత్, పర్వతాలు, అప్రోజ్, మేస్త్రి బాలస్వామి ఉన్నారు.

తలకొండపల్లి మండలంలో

తలకొండపల్లి జనవరి12,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో స్వామి వివేకానందం జయంతి సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వామి వివేకానందుని జీవితాన్ని యువత స్ఫూర్తిగా తీసుకొని ఆయన బాటలో ప్రయనించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ అధ్యక్షుడు ప్రకాష్ గౌడ్, జడ్పి కో ఆప్షన్ మెంబర్ మూజీబుర్ రహేమాన్, ఉప సర్పంచ్ అజీజ్, పాక్స్ వైస్ చైర్మన్ కూన రవి, ఎంపిటిసి అంబాజీ, విష్ణువర్ధన్ ,ముకుందరావు, నాయకులు అవినాష్ గౌడ్, శ్రీనివాసులు, రాజు, సుదర్శన్, ఆరిఫ్, మారుతి, గోపాల కృష్ణ, సుదర్శన్, గిరి, శేఖర్, అంజి ,బాల్ రాజ్, విజయ్, లింగం, రాములు, శ్రీశైలం, యుగేందర్, రఫీ, రషీద్, సుల్తాన్, కృష్ణయ్య, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎబివిపి ఆధ్వర్యంలో : మండల కేంద్రంలో వివేకానంద జయంతి వేడుకలను ఎబివిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెవైఎం అదనపు రాష్ట్ర కార్యదర్శి నీలకంటి పాండు పాల్గొని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి నాయకులు కట్టుమల్ల విజయ్ కుమార్, నగర సంయుక్త కార్యదర్శి భరత్, నాయకులు హరీష్, శ్రీకాంత్, శేఖర్, శివ, ప్రసాద్, అఖిల్, మల్లేష్, పాల్గొన్నారు.

జిల్లెడు చౌదరిగూడ మండలంలో

జిల్లెడు చౌదరిగూడ, జనవరి 12,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం స్వామి వివేకానంద జయంతిని ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని పద్మారం గ్రామంలో సర్పంచ్ లక్ష్మీసుధ నర్సింహులు స్వామి వివేకానంద విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అలాగె పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో సర్పంచ్ కమ్మరి భూపాలచారి స్వామి వివేకానంద విగ్రహానికి పూల మాళలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రాములు, మాజి సర్పంచ్ శంకరయ్య, నర్సింహులు, శ్రీకాంత్, నారాయణగౌడ్, బాల్‌రాజు, సుధాకర్‌రెడ్డి, నరేష్, శ్రీశైలం. అరవింద్‌రెడ్డి, సత్యం, తర్నం, వెంకట్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ళ మండలంలో

చేవెళ్ళ, జనవరి 12, ప్రభాతవార్త : కశాశాల విద్యార్థులు విద్యపైననే దృష్టిని సారించాలని ఉస్మానియా యూనివర్సిటీ ప్రోఫేసర్ హరి సింగ్‌నాయక్ సూచించారు. గురువారం చేవెళ్లలోని శ్రీ వివేకానంద జూనియర్ అండ్ డీగ్రీ కళాశాలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా అయన జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రోఫేసర్ హరి సింగ్‌నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్య సాధనలో ఎట్టి పరిస్థితుల్లో మధ్యలో ఆగిపోవద్దన్నారు. తమ లక్ష్యాలను సాధించుకునేందుకు ప్రతి విద్యార్థి కష్టపడాలన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన తులసీగుప్తాను కశాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. డీగ్రీలో ఉత్తమ ప్రతిభ చాటిన జీపిఏ 10 10 సాధించిన మమతకు కశాశాల చైర్మన్ దేరవ వెంకట్‌రెడ్డి రూ.10 వేయిల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ క్రిష్ణారెడ్డి, డైరెక్టర్ ఇంద్రాసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

షాబాద్ మండలంలో

షాబాద్, జనవరి 12, ప్రభాతవార్త : స్వామి వివేకానందుడు దేశానికే స్ఫూర్తి అని యువతకు ఆదర్శప్రాయుడని బీజేవైఎం స్వచ్ఛభారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము తెలిపారు. గురువారం షాబాద్ మండలంలో తాళ్లపల్లి, కుమ్మరిగూడ, షాబాద్, కుర్వగూడ, ముద్దెంగూడ, మన్మర్రి, మల్లారెడ్డిగూడ, సర్దార్‌నగర్, నాగర్‌గూడ, కక్కులూర్ తదితర గ్రామాల్లో స్వామి వివేకానంద 160వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి మహేందర్, బీసీమోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీశైలం, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు హరీష్, అనంతం, ఏబీవీపీ నగర కార్యదర్శి ప్రవీణ్, యువజన సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

షాద్‌నగర్ పట్టణంలో

షాద్‌నగర్, జనవరి 12, (ప్రభాతవార్త) : స్వామి వివేకానందను నేటి యువత ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని స్థానిక ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. గురువారం స్వామి వివేకానంద జయంతిని పురస్కారించుకొని పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలుళర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ విద్యార్థులతో కొద్ది సేపు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొందుర్గు మండలంలో

కొందుర్గు, జనవరి 12, (ప్రభాతవార్త) : ప్రపంచ మహాసభలో దారలంగా ప్రసంగించి దేశం యొక్క కీర్తి ప్రతిష్టలను పెంచిన మహానీయుడు స్వామి వివేకానందుడని స్థానిక శివాజీ యువజన మాజీ అధ్యక్షుడు పేర్మళ్ల చంద్రశేఖర్ అన్నారు. గురువారం కొందుర్గు బస్టాండ్ ఆవరణలో ఛత్రపతి శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. అలాగే పర్వతాపూర్ గ్రామ చావిడి వద్ద ఏర్పాటు చేసిన వివేకానంద జయంతి వేడుకలలో బీజేపీ మండల యువ నాయకుడు బోయ ఆశోక్ పాల్గొని మాట్లాడుతూ... యువకలందరూ వివేకానంద ఆదర్శంగా తీసుకొని సన్మార్గంలో నడువాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు కావలి యాదయ్య, ఇస్తారి సత్యం, నర్సింలు, గణేష్, శ్రీశైలం, నరేందర్, పెద్ది శ్రీనివాస్‌గుప్త, వెంకటేష్, మల్లేష్‌గౌడ్, నర్సింలు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియోషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తున్న సీనియర్ న్యాయవాదులు రవీశంకర్‌గౌడ్, బి.యాదిరెడ్డి, పాండురంగారెడ్డి, సురేష్, వెంకటేష్, బాలస్వామి, మల్లేష్, యాదగిరి, రవి, మహేందర్, సుదర్శన్ తదితరులు(చేవెళ్ళ - ప్రభాతవార్త)

డీగ్రీలో ఉత్తమ ప్రతిభను చాటిన మమతకు రూ.10 వేయిల నగదును అందజేస్తున్న కశాశాల చైర్మన్ దేరవ వెంకట్‌రెడ్డి

షాబాద్‌లో స్వామి వివేకానంద విగ్రహానికి

విద్యార్థినితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

సాయి దివ్యరూపం..జ్ఞాన కాంతి దీపం

-26న నందిగామలో సాయినాథుని విగ్రహప్రతిష్ట

-ఆలయ నిర్మాణ పనులను పరిశీలించిన తాండ్ర బ్రదర్స్

నందిగామలో కొత్తగా నిర్మించిన సాయిబాబ ఆలయాన్ని పరిశీలిస్తున్న సర్పంచ్, తాండ్ర బ్రదర్స్, తదితరులు

నందిగామ జనవరి12,ప్రభాతవార్త : నందిగామ మండల కేంద్రంలోని శ్రీ శివరామాంజనేయ స్వామి దేవాలయంలో ప్రముఖ సంఘసేవకులు, ఆలయ నిర్మాణ కర్తలు తాండ్ర రామక్రిష్ణా రెడ్డి, తాండ్ర గోపాల్ రెడ్డి బ్రదర్స్ నూతనంగా నిర్మించిన శ్రీ సాయి నాథుని ఆలయాన్ని గురువారం సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డితో కలిసి పరిశీలించారు. సంక్రాంతి పర్వదినం అనంతరం ఈ నెల 26 వ తేదిన సాయి నాథుని విగ్రహ విష్కరణ కార్యక్రమాన్ని వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్మాణ కర్తలు తెలిపారు. ఈ పర్వదిన నేపథ్యంలో ఈ నెల 24వ తేది నుండి 26వ వరకు వైభవోపేతంగా వేడుకలు నిర్వహిస్తారని ఈ వేడుకలకు అత్యధిక సంఖ్యలో భక్తులు, ప్రజలు భారీ ఎత్తున్న హాజరై విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థి ఉమాదేవిని అభినందించిన గురుకులాల కార్యదర్శి రోనాల్డ్ రోస్

మొయినాబాద్, జనవరి 12, ప్రభాతవార్త : జాతీయ స్థాయి వైజ్ఞానిక పోటీలకు ఎంపికైన చేవెళ్ల గురుకుల స్వేచ్ఛా బాలికల పాఠశాల విద్యార్థి ఉమాదేవి, విద్యార్థి ఉమాదేవిని గురుకులాల కార్యదర్శి రోనాల్డ్ రోస్, ప్రిన్సిపాల్ రమాదేవి, ఉపద్యాయులు అభినందించారు, ఈ నెల తోమిదోవ తేదిల్లో నిర్మల్ జిల్లాలోని కొండాపూర్‌లో ఉన్న సెయింట్ థామస్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక పర్యావరణ ఇన్స్పైర్ మనక్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 256 ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ పోటీల్లో తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల స్వేచ్ఛా బాలికల పాఠశాల నుండి 10వ తరగతి చదువుతున్న ఉమాదేవి ఇన్స్పైర్ మనక్‌లో భాగంగా ప్లాస్టిక్ ఈటింగ్ ఎడిబుల్ మష్రూమ్ (ప్లాస్టిక్ తినదగిన పుట్టగొడుగులు) అనే ప్రాజెక్టును ప్రదర్శించడం జరిగింది. మెత్తం నమూనాలలో 26 నమునాలు జాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగింది, 26 నమూనాలలో చేవెళ్ల పాఠశాల నుంచి ప్రదంర్శించిన ప్లాస్టిక్ ఈటింగ్ ఎడిబుల్ మష్రూమ్ ప్రజెక్టును జాతీయ స్థాయికి ఎంపికచేశారు, ఈ నమూనాను ఈ నెల 26 రిపబ్లిక్ డే రోజున ఢిల్లీలో ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు, విద్యార్థిని ఉమాదేవిని ఉపాద్యాయిని శ్వేత మరియు సత్వింధర్ ని పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయ బృందం కలిసి అందరి ముందు సర్టిఫికెట్ షీల్డ్‌తో అభినందించారు. రాష్ట్రస్థాయి నుండి జాతీయ స్థాయికి ఎంపిక కావడం ఎంతో ఆనందదాయకంగా ఉందని అన్నారు, ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ గురుకులాల కార్యదర్శి రోనాల్డ్‌రోస్ విద్యార్థిని ఉమాదేవిని మరియు ఉపద్యాయులు శ్వేత, సత్వీందర్ ను ఫోన్‌లో పలకరించి అభినందించారు.

బ్లాక్ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై నేడు అవగాహన

యాచారం, జనవరి 12 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నేడు ఉదయం 11 గంటలకు బ్లాక్ పంచాయితీ అభివృద్ధి ప్రణాళికపై ఒక్క రోజు అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విజయలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు మండల పరిషత్ అధ్యక్షులు, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, మండల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, గ్రామ సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులంతా హాజరు కావాలని ఆమె కోరారు.

నిధుల విడుదలలో జాప్యం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు: సర్పంచ్ ఎండి హబీబుద్దీన్

యాచారం, జనవరి 12 ప్రభాతవార్త

గ్రామపంచాయితీలకు నిధుల విడుదల చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయని కొత్తపల్లి సర్పంచ్ ఎండి హబీబుద్దీన్ ఆరోపించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామపంచాయితీలకు నిధులు విడుదల చేశామని కేంద్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని గత సంవత్సర కాలంగా 10 నెలల బిల్లులు రావాల్సి ఉండగా కేవలం ఒక్క నెల బిల్లులు మాత్రమే విడుదల చేసిందని, ఇంకా తొమ్మిది నెలల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం మూడు నెలలకొకసారి బిల్లుల చెల్లింపులో భాగంగా ఒక నెల బిల్లులు మాత్రమే చెల్లిస్తుందన్నారు. అరకొర నిధుల చెల్లింపు, నిధుల ఫ్రీజింగ్‌తో గ్రామపంచాయితీలు కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయితీలకు రూ. 5 వేల కోట్ల నిధులు మంజూరు చేశామని పేర్కొనడం అవాస్తవమన్నారు. చేపట్టిన పనులకు బిల్లులు రాక ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. వచ్చిన కొద్ది బిల్లులు ట్రాక్టర్ నిర్వహణకే సరిపోతుందని, వీధి దీపాలు, పారిశుద్య పనులు, సిబ్బంది వేతనాలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేటికీ 2011 జనాభా లెక్కల ప్రకారమే అరొకర నిధులు విడుదల చేస్తున్నాయని, 2023లో సైతం 2011 జనాభా లెక్కల ప్రకారం నిధులు విడుదల చేయడం సరికాదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో కనీసం 2 శాతం నిధులు గ్రామపంచాయితీలకు కేటాయించకపోవడం భాదాకరమన్నారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బకాయి బిల్లులను విడుదల చేయడంతో పాటు 2021 ప్రకారం నిధులు కేటాయించాలని, రానున్న బడ్జెట్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయితీలకు 10 శాతం నిధులను కేటాయించాలన్నారు. పెన్షన్‌లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, కళ్యాణలక్ష్మి, దళితబంధు పథకాలలో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియలో అన్ని అధికారాలు సర్పంచ్‌లకు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ముచ్చర్ల సంపత్

మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మోటే శ్రీశైలం

నియామక పత్రాలను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

యాచారం, జనవరి 12 ప్రభాతవార్త

యాచారం మండలం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని, పార్టీలో సమన్వయలోపంతోనే విజయం సాధించలేకపోతున్నామని మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. భవిష్యత్‌లో పక్కా ప్రణాళికతో అందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. అధికార పార్టీ నేతలు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు నమ్మరని, భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజలు విసుగు చెందారని, త్వరలోనే వారికి గుణపాఠం చెప్పే రోజులు రానున్నాయన్నారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ నూతన కార్యనిర్వాహణ కమిటీని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు నర్సింహ

అక్రమంగా ఇసుక రవాణ చేస్తే కఠిన చర్యలు : ఎస్సై గిరి

చౌడపూర్ జనవరి12,ప్రభాతవార్త : ఎలాంటి అనుమతులు లేకుండా,అక్రమంగా ఇసుక రవాణా చేసినా,నిలువ ఉంచినా కేసు నమోదు చేస్తామని ఎస్సై గిరి తెలిపారు.మండల పరిధిలోని ఈర్ల వాగు తండాకు చెందిన గోపాల్ అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా గురూరం ఉదయం 5గంటల సమయంలో విధుల్లో ఉన్న కానిస్టేబల్స్ శ్రీనివాస్, చంద్రశేఖర్,వాహనాన్ని ఆపి పత్రాలు తనిఖీ చేయగా ఎలాంటి అనుమతులు లేకపోవడంతో స్టేషన్‌కు తరలించారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్నాడని అతనిపై కేసు నమోదు చేశామని ఎస్సై గిరి తెలిపారు.

చందానగర్ గ్రామంలో వాలీబాల్ పోటీలు ప్రారంభం

మొయినాబాద్, జనవరి 12, ప్రభాతవార్త : మొయినాబాద్ మండలంలోని చందానగర్ గ్రామంలో చేవెళ్ల నియోజకవర్గం స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభమయ్యాయి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా చేవెళ్ల కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షుడు మందాడి మల్లారెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులకు క్రీడలతోనే మైరుగైన ఆరోగ్యం అభిస్తుందని, క్రీడలు మానవ శరీరానికి ఎంతో అవసరమన్నారు, శారీరక వ్యాయమం లేకపోతే నేటి పరిస్థితుల్లో ఇప్పుడు ఉన్న వాతావరణ పరిస్థితులకు ఎన్నో రకాల జబ్బుల బారినపడే అవకాశం ఉందన్నారు, క్రీడలు మానిషికి మానసిక ఉల్లాసాన్ని కలిగించడంతోపాటు, వ్యక్తిగత ఎదుగుదలకు ఎంతో దోహదపడుతుందన్నారు, చందానగర్ గ్రామంలో 3 రోజుల పాటు జరిగే నియోజకవర్గం స్థాయి వాలీబాల్ పోటీలను యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు, దాదాపు 50 టీమ్‌లు రిజిస్ట్రేషన్ నమోదుచేసుకున్నాయన్నారు, టోర్నమెంట్ నిర్వాహకులు కుమ్మరి రాజు, గైరి, శంకర్, ఫెరోజ్‌లు తధితరులు కలిసి ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నారు,

సంప్రదాయాలకు పుట్టినిల్లు తెలంగాణ

గంగిరెద్దు విన్యాసంతో విద్యార్థులు

తాండూరు, జనవరి 12, ప్రభాతవార్త: తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు పుట్టినిల్లు అని తాండూరు పట్టణంలోని క్రిష్ణవేణి కాన్సెప్ట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, డైరెక్టర్ సతీష్‌లు అన్నారు. గురువారం పాఠశాలలో సంక్రాంతి వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా పాఠశాలలో రంగవల్లి పోటీలు నిర్వహించారు. విద్యార్థులు పాఠశాలలో రంగు రంగుల రంగవల్లులతో, ముచ్చటైన గొబ్బమ్మలతో ఆలంకరించి ఆట, పాటలతో సంక్రాంతి సందడి చేశారు. గాలి పటాలను ఎగురవేస్తు ఆకాశంలో హరివిల్లును పంచారు. నృత్య ప్రదర్శన, గంగిరెద్దుల విన్యాసం ఆహుతులను ఆకట్టుకుంది. రంగురంగుల ముగ్గులు వేసి అబ్బుర పరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, డైరెక్టర్ సతీష్‌లు విద్యార్థులకు సంక్రాంతి పండగ గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్రం సంస్కృతి సంప్రదాయాలకు పుట్టినిల్లు అని, సంక్రాంతి సంబురాలు పాఠశాలలో ఇంత అట్టహాసంగా జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బోగి మంటలను ఏర్పాటు చేసి హరిదాసు నృత్యం, కోలాటంతో సందడి చేస్తూ ముగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

తాండూరు, జనవరి 12, ప్రభాతవార్త: వాసవి క్లబ్ తాండూరు శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వాసవి క్లబ్ జిల్లా క్యాబినేట్ జాయింట్ సెక్రెటరి(డిస్ట్రిక్ 108ఎ) రొంపల్లి సంతోషికుమార్ నేతృత్వంలో 2023-24 సంవత్సరానికి సంబందించి నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. క్లబ్ తాండూరు శాఖ అధ్యక్షులుగా రెడ్డి శెట్టి సతీష్, ఉపాధ్యక్షులుగా బీచ వీరేష్, కార్యదర్శిగా చల్లా గుణవర్ధన్, సహ కార్యదర్శిగా మంకాల్ రఘురాం, కోశాధికారిగా చల్లా వినయ్, జోన్ చైర్మన్‌గా కేశిగారి ప్రవీణ్‌కుమార్, డిస్ట్రిక్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా గుముడాల గౌరీ శంకర్‌ను నియమించారు. ఈ సందర్భంగా జిల్లా సెక్రెటరీ రొంపల్లి సంతోష్ నియామక పత్రం అందజేశారు. నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుండాలని అన్నారు.

విద్యర్థులకు ముగ్గుల పోటీల నిర్వహణ

ముగ్గుల పోటీలో పాల్గొన్న విద్యార్థులు.

బొంరాస్‌పేట్,జనవరి12,ప్రభాతవార్త ః బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో ఉన్న రెయిన్‌బో పాఠశాలలో విద్యార్థులకు సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను పాఠశాల కరస్పాండెంట్ నిర్వహించారు.ముగ్గుల పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందించడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అన్వర్,హైమద్,పార్వతి, కవిత,స్వరూప,సన,పల్లవి,యాదమ్మ,శ్వేత,సంగీత,సాగరిక తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కాంగ్రెస్ నూతన ఇంచార్జి మానిక్‌రావు ఠాక్రేను గురువారం గాంధీభవన్‌లో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుబాకాంక్షలు తెలిపిన టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, చేవెళ్ల మండల పార్టీ ఉపాధ్యక్షుడు పాండుయాదవ్ తదితరులు (చేవెళ్ళ - ప్రభాతవార్త)

వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న శుభప్రదపటేల్

పూడూరు మండలం మన్నెగూడలో 2కెరన్‌లో పాల్గొన్న విద్యార్థులు,పోలీసులు తదితరులు

స్వామి వివేకానందకు నివాళులు అర్పిస్తున్న కేజీబీవి ఉపాధ్యాయులు,విద్యార్థులు

కొడంగల్‌లో స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

కోట్‌పల్లి మండల కేంద్రంలో స్వామి వివేకానంద వేడుకలో ఆయన విగ్రహానికి పూలమాల వేస్తున్న మండల వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఉప్పరి మహేందర్,

మాట్లాడుతున్న ఎస్ఐ రవూఫ్

.వివేకానంద జయంతిలో పాల్గొన్న ఉపాధ్యాయులు.

యువతరానికి మార్గదర్శకుడు వివేకానందుడు

తాండూరులో

తాండూరు, జనవరి 12, ప్రభాతవార్త : యువతరానికి మార్గదర్శకుడు స్వామి వివేకానందుడని, ప్రతి యువత ఆయన ఆశయసాధనకు కృషి చేయాలని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నారు. స్వామి వివేకానంద జయంతి వేడుకలను తాండూరులో ఘనంగా నిర్వహించారు. తాండూరులో పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న వివేకానందుని విగ్రహం వద్ద వివేక్ సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ పాల్గొని వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి అధ్యక్షులు వీరభద్రయ్య, టిఎల్ఎఫ్ అధ్యక్షులు బసంత్, బీసీ జిల్లా జేఏసీ అధ్యక్షులు రాము, తాండూరు బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు హనుమంతు, పవన్, సాహిల్, నాయకులు గౌడి విష్ణు, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మయ్య, భను, కుర్వ బాలు, విజయ్, నరేష్ గౌడ్, రామకృష్ణ, శ్రీశైలం, హరీష్, విద్యార్థులుపాల్గొన్నారు.

కుల్కచర్ల మండలంలో

కుల్కచర్ల, జనవరి12, ప్రభాతవార్త; స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రదాత అని కల్కచర్ల మండల నాయకులు అన్నారు.గురువారం స్వామి వివేకానంద 160వ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆదునిక భారతావనికి ఋషి అని ఈ దేశానికి వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి అని అభివర్ణించారు.యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని కుల్కచర్ల మండల పరిదిలోని బండ వెల్కిచర్ల,ఘనపూర్,ముజాహిద్‌పూర్,కుస్మసముద్రం,ఇప్పాయపల్లి తదితర గ్రామాలలో వివేకానంద విగ్రహనికి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మండల కేంద్రంతో పాటు వివిద గ్రామాలకు చెందిన నాయకులు యువకులు వివేకానంద యువజన సంఘ సభ్యులు నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కోట్‌పల్లి మండలంలో

కోట్‌పల్లి, జనవరి 12, ప్రభాతవార్త; : కోట్‌పల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో గురువారం నాడు స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. వివేకానంద గారు భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చేప్పిన వ్యక్తి అని అయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సమ్మయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా,ఉపాధ్యక్షులు మోసిన్, ప్రధాన కార్యదర్శి సుశీల్‌కుమార్,యువజన నాయకుడు దినేష్,రైతు సంఘం అధ్యక్షులు రత్నయ్య జి.నర్సింలు,శివకుమార్,బుగ్గాపురం ఇంచార్జ్ నర్సింలుగౌడ్,శివకుమార్, తదితరులు పాల్గొన్నారు

బొంరాస్‌పేట్ మండలంలో

బొంరాస్‌పేట్,జనవరి12,ప్రభాతవార్త ః బొంరాస్‌పేట్ మండల విద్యావనరుల కేంద్రం,మండల వ్యాప్తంగా స్వామి వివేకనంద 160వ జయంతిని అయన చిత్రపటంకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.యువతకు స్వామి వివేకానంద స్ఫూర్తి అన్నారు.భారతదేశం పేరు,సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పినగొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అన్నారు.తన గురువు రామకృష్ణ పరమహంస పేరుతో రామకృష్ణ మీషన్,రామకృష్ణ మఠాలను స్థాపించి అనేక మందినివిద్యావంతులను సమాజసేవకు అంకితం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఎచ్ఎం పాపిరెడ్డి,ఉపాధ్యాయులు గౌరారం గోపాల్,బాకారం చంద్రశేఖర్,అనిల్‌కుమార్, రవిందర్‌గౌడ్,కాశీపతి,వెంకటేష్,నరేందర్,లక్ష్మి,శ్రీప్రియ,అనితభాయ్,సీమపర్వీన్,రాధ,సిబ్బంది గౌస్,ఖలీల్,సిఆర్‌పి బావుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

పూడూరు మండలంలో

పూడూరు, జనవరి 12, ప్రభాతవార్త : యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని చెన్‌గోముల్ ఏఎస్ఐ సంగమేశ్వర్ అన్నారు.స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గురువారం పూడూరు మండలం పరిధిలోని మన్నెగూడలో పాఠశాలల విద్యార్థులతో కలిసి 2కెరన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన స్వామి వివేకానంద సేవలు మరువలేనివని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితోపాటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

కొడంగల్‌లో

కొడంగల్,జనవరి 12ప్రభాతవార్త : యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద భారతదేశ ఖ్యాతిని,మన సంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం గురువారం కొడంగల్‌లో నిర్వహించిన స్వామి వివేకానంద 160వ జయంతి వేడుకలకు ముఖ్య అతిధిగా హజరై స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో హిందువాహిని,ఆర్ఎస్ఎస్ సభ్యులు రవీందర్‌నాయక్,బత్తుల మల్లయ్య పాల్గొన్నారు.

మండల పరిధిలోని పర్సాపూర్‌లో స్వామి వివేకానంద జయంతి వేడుకలుః

మండల పరిధిలోని పర్సపూర్‌లో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వివేకానంద స్వామి చిత్రపటానికి ఎంపీటి శ్రీనివాస్,గ్రామసర్పంచ్ సయ్యద్ అంజద్,పంచాయతీ కార్యదర్శులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

పెద్దేముల్ మండలంలో

పెద్దేముల్, జనవరి 12, ప్రభాతవార్త; యువతకు స్ఫూర్తి ప్రధాత, మార్గ దర్శకుడు, భారతదేశ ఖ్యాతిని, సంప్రదాయల విలువలను ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకనందుడని పెద్దేముల్ ఎస్ఐ అబ్దుల్ రవూఫ్ అన్నారు. గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారి గుండా ర్యాలీ నిర్వహించి చౌరాస్తాలో స్వామి వివేకనందుడి విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవూఫ్ మాట్లాడుతూ నేటితరం యువత స్వామి వివేకనందుడి ఆలోచన విధానాలతో ముందుకు సాగితే భవిషత్తు ఉజ్వలంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మౌనేశ్వర్‌చారీ, ఎస్ఎంసి చైర్మెన్ ఎల్లారెడ్డి, డివై నర్సిములు, ఏబివిపి నాయకులు సిఎచ్ శ్రీకాంత్, రాకేశ్, శివకుమార్, విద్యార్థులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. మంబాపూర్‌లో నిర్వహించిన స్వామి వివేకనందా జయంతిలో సర్పంచ్ ఆర్.శ్రావన్, యంపిటిసి వై,శ్రీనివాస్, వార్డు సభ్యులు మోహిద్, కిరన్, క్రిష్ణ, యువజన సంఘం సభ్యులు హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరాటే ఆత్మరక్షణ కోసం ఉపయోగపడుతుంది : మాస్టర్ శ్రీనివాస్

ఉత్తీర్ణత పొందిన సర్టిఫికెట్లతో కరాటే విద్యార్థులు,వక్కన కరాటే మాస్టర్ జాజుల శ్రీనివాస్ తదితరులు

పూడూరు, జనవరి 12, ప్రభాతవార్త : కరాటే ఆత్మరక్షణకోసం ఎంతగానో ఉపయోగపడుతుందని మాస్టర్ జాజుల శ్రీనివాస్ పేర్కొన్నారు.గురువారం పూడూరు మండలం పరిధిలోని హిట్స్ కళాశాలలో స్పోర్ట్స్ కరాటే డు అసోషియేషన్ ఆఫ్ ఇండియా ఫౌండర్ చీఫ్ శ్రీనివాస్ అధ్వర్యంలో విద్యార్థులకు బెల్టుల సాధనకోసం పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా పోటీలలో పాల్గొన్న 70మందిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్లతోపాటు బెల్టులను అందజేశారు.ఈ సందర్భంఒగా ఆయన మాట్లాడుతూ మార్షల్ కరాటేను నేర్చుకోవడంవల్ల పల్లలు ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉందని వివరించారు.ఈ కార్యక్రమంలో టిజెఎస్‌కెఐ ఇన్‌స్టక్టర్స్ ఎం శ్రీనివాస్,వైష్ణవి పాల్గొన్నారు.

బూత్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతనం చేయాలి

-తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఇంచార్జి కార్యదర్శి సయ్యద్ ఖలీద్ అహ్మద్

చేవెళ్ళ, జనవరి 12, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరు బూత్ స్థాయిలో ముందుగా బలోపేతనం చేయాలని తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఇంచార్జి కార్యదర్శి సయ్యద్ ఖలీద్ అహ్మద్ అన్నారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలోని యువజన కాంగ్రెస్ కార్యాలయంలో యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఇంచార్జి కార్యదర్శి సయ్యద్ ఖలీద్ అహ్మద్ మాట్లాడుతూ ప్రతి బూత్‌లో ఖచ్చితంగా 5 మంది చోప్పున రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. ప్రతి కార్యకర్త గ్రామీణ ప్రాంతాల్లో పార్టీని బలపరుచాలన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విదానాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ జోడో బూత్ జోడో నియోజకవర్గ ఇంచార్జి క్రిష్ణాంరాజు, చేవెళ్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడుపల్లి పెంటారెడ్డి, నవాబ్‌పేట్ మండల అధ్యక్షుడు గణపురం ప్రసాద్, శాబాద్ మండల అధ్యక్షుడు బాలక్రిష్ణా, మొయినాబాద్ మండల అధ్యక్షుడు నిరంజన్‌గౌడ్, శంకర్‌పల్లి మండల అధ్యక్షుడు ప్రశాంత్‌రెడ్డి, యాదవరెడ్డి, శేఖర్, బలరాజ్,ప్రసాద్, మధుగౌడ్, చేవెళ్ల మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హత్‌సే హత్ జోడో పాదయాత్ర ద్వార ప్రజల్లో మరింత చైతన్యం

- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వీర్లపల్లి శంకర్

మాణిక్యంరావు ఠాక్రేకు వీర్లపల్లి శంకర్‌ను పరిచయం చేస్తున్న రేవంత్‌రెడ్డి

షాద్‌నగర్, జనవరి 12, (ప్రభాతవార్త) : రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ద్వారా ప్రజల్లో చైతన్యం వచ్చిందని, ఈనెల 26 నుంచి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టబోయే హత్ సే హత్ జోడో పాదయాత్ర ద్వారా ప్రజల్లో మరింత చైతన్యం పెరుగుతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న నియంత పాలన గురించి ప్రజలకు వివరిస్తామని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం గాంధీ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర నూతన కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మాణిక్ రావు ఠాక్రేను పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమాక్షంలో షాద్‌నగర్ నియోకవర్గ ఇంఛార్జీ, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ప్రత్యేకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మాణిక్యరావుఠాక్రే పూల బోకే అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.... త్వరలో చేపట్టబోయే హత్‌సే హత్ జోడో పాదయాత్రకు సంబంధించి నియోజకవర్గ ఇంఛార్జీలకు పలు సూచనలు, సలహాలు అందించడం జరిగిందని ఆయన మీడియాకు వివరించారు. రేవంత్‌రెడ్డి చేపడుతున్న పాదయాత్ర కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంతగానో ఎదురుచూస్తున్నారని, రాబోయే రోజుల్లో మళ్లీ కాంగ్రెస్‌కు పూర్వవైభవం రాబోతుందని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు.

తెలంగాణ కాంగ్రెస్ నూతన ఇంచార్జి మానిక్‌రావు ఠాక్రేను గురువారం గాంధీభవన్‌లో కలిసి శుబాకాంక్షలు తెలిపిన చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సున్నపు వసంతం (చేవెళ్ళ - ప్రభాతవార్త)

ప్రతి ఒక్కరూ సహాయం చేసే గుణం అలవర్చుకోవాలి

-యువజన సంఘం అధ్యక్షులు హర్షవర్ధన్‌రెడ్డి

పెద్దేముల్, జనవరి 12, ప్రభాతవార్త; ప్రతి ఒక్కరు సహాయం చేసే గుణం అలవర్చుకోవాలని యువజన సంఘం అధ్యక్షుడు హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వామి వివేకనందుడి జయంతి సందర్భంగా పెద్దేముల్ మండలం మంబాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలకు అనిల్‌రాథోడ్ యువసేన అధ్యక్షుడు అనిల్ రాథోడ్ మైక్‌సిస్టంను అందజేసారు.ఈ సందర్భంగా హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తాను సంపాదించిన దానిలో కొంతనైన ఇతరులకు సహాయం చేస్తే అందులో ఉన్న తృప్తి మరేందులోలేదని అన్నారు. జిల్లా పరిషత్ పాఠశాలకు అనిల్‌రాథోడ్ మైక్‌సెట్‌ను అందజేయడం అభినందనీయమని అన్నారు. అనిల్‌రాథోడ్‌ను ఆదర్శంగా తీసుకొని మరికొందరు సమాజసేవకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆర్.శ్రావన్, యంపిటిసి వై.శ్రీనివాస్, మారెపల్లి సర్పంచ్ బలవంతరెడ్డి,వార్డు సభ్యులు మోహిత్ కిరన్‌కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

టీవీవీ ఆధ్వర్యంలో అనాధ విద్యార్థులకు నిత్యావసర సరుకులు

కొడంగల్,జనవరి 12ప్రభాతవార్త

సేవా భావంతో ఏర్పాటైన తెలంగాణా విద్యావంతుల వేదిక ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతు అనాథలకు చేయూతను అందించడం జరుగుతుందని టీవీవీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్ అన్నారు.కొడంగల్ మండలంలోని టేకుల్‌కోడ్ గ్రామానికి చెందిన తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన పేద విద్యార్థులు రాజు,గణేష్,పూజ,శ్రావణీలకు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం నిత్యవసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో టీవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకారం చంద్రశేఖర్,తపస్ కొడంగల్ మండల ప్రధాన కార్యదర్శి ఇల్లూరి క్రాంతికుమార్,టీఎస్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు వేణుగోపాల్,ఉపాధ్యాయులు కరుణాకర్,కిసాన్‌బంధు సతీష్,స్నేహ తదితరులు పాల్గొన్నారు.

పూజారులు చేస్తున్న సేవలు ఉన్నతమైనవి : మారుతీ కిరణ్

పూడూరు, జనవరి 12, ప్రభాతవార్త : మందిరాలలో పూజారులు చేస్తున్న సేవలు ఉన్నతమైనవని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర నాయకుడు మారుతీ కిరణ్‌బూనేటి పేర్కొన్నారు.గురువారం పూడూరు మండలం పరిధిలోని పెద్ద ఉమ్మెంతాల్,అంగడి చిట్టంపల్లి, కుత్బుల్లాపూర్, చెన్‌గోముల్, కంకల్, మేడిపల్లి కలాన్ గ్రామాల్లోని దేవాలయాల్లో పనిచేస్తున్న పూజారులకు దోతి,చీరలను అందజేసి సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న దేవాలయాల అభివృద్ధికి భారతీయ జనతాపార్టీ కృషి చేస్తుందని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు జాజుల అనీల్,నాయకులు మల్లేష్,శేఖర్,రాజు, వేణుగోపాల్‌చారి, ప్రభాకర్,శ్రీనివాస్‌చారి,నర్సిహ్మారెడ్డి,మల్లయ్య,ప్రశాంత్, పవన్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ అబివృద్ధికి అందరు కృషి చేయాలి : ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

దోమ జనవరి 12 ప్రభాతవార్త : భారతరాష్ట్రసమితి పార్టీకి అందరు బాద్యతగా పనిచేయాలని పర్గి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు.గురవారంనాడు మండల పరిదిలోని దిర్సంపల్లి గ్రామములో 18 గ్రామ పంచాయతీగ్రామాల కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమములో ముఖ్యఅతిఉథిా హజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అబివృద్ధి కోసం ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరెవిదంగా కార్యకర్తలు సైనికుల్లాగా పనిచేయాలని పిలుపు నిచ్చారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత నేతెలంగాణలోని ప్రజలు అబివృద్ధి చెందారని అందరు గుర్తించుకోవాలని తెలియజేశారు.శుక్రవారంనాడు దోమ మండల కేంద్రములోపార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమము జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షులు గోపాల్‌గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి నాగిరెడ్డి,పర్గి మార్కెట్‌కమిటి చైర్మెన్ సురెందర్,వైస్‌యపిపి మల్లేశం,మండలసర్పంచుల సంఘం అధ్యక్షులు రాజిరెడ్డి,మండల రైతుసమన్వయ అధ్యక్షులు బి.లక్ష్మయ్య,మాజియంపిపి రాజగోపాలాచారి,కుల్కచర్ల మార్కెట్‌కమిటి చైర్మెన్ హరిక్రిష్ణ,సర్పంచులు,యంపిటిసిలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల చదువులకు దాతలు ముందుకు రావాలి

శంకర్‌పల్లి, జనవరి 12, ప్రభాతవార్త : విద్యార్థుల చదువులకు దాతలు ముందుకు రావాలని మండల విద్యాధికారి అక్బర్ తెలిపారు. శంకర్‌పల్లి మండలం రావులపల్లి కలాన్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు గురువారం గ్రామానికి చెందిన షరీఫ్ బాయి బ్రై, బెల్ట్, ఐడీ కార్డులు, షూ, సాక్స్‌లను పంపిణీ చేశారు. అదేవిధంగా పాఠశాల డిజిటల్ క్లాస్ రూం రక్షణార్థం పటిష్టమైన ఉక్కు తలుపులను అందజేశారు. విద్యార్థులకు మంచి రుచికరమైన భోజనాన్ని అందించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి సహాయం సహకారాలు అందించడం సంతోషంగా ఉందన్నారు. పాఠశాలకు కనీస సౌకర్యాలు సమకూర్చడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో అక్బర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజయ్య, సర్పంచ్ పావనిహన్మంత్‌రెడ్డి, ఉపసర్పంచ్ బుచ్చిరెడ్డి, మహారాజ్‌పేట్ ప్రధానోపాధ్యాయులు తాహ